విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 08 జనవరి 2025 8 పేజీలు

ఎవరికి వారే యమునా తీరే!

- మంట పెట్టి చోద్యం చూస్తున్న అధిష్టానం
- నలిగిపోతున్న తెలుగు తమ్ముళ్లు
- అధికారం వచ్చి 7 నెలలైనా అసంతృప్తిలో పసుపు సేన

> కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రతిపక్షంలోనే ఉన్నామా...! అనేలా అనేకచోట్ల పరిస్థితి కనిపిస్తుంది.ఇందుకు ప్రధాన కారణం నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం,అధిష్టానం నాయకుల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించేందుకు చొరవ చూపకపోవడమేనని పలు విమర్శలు వస్తున్నాయి. ఇక కార్యకర్తల పరిస్థితి అయితే అసలు అధికారంలో ఉన్నామా..? అనే అనుమానాలు కలుగుతున్నాయి. టిడిపి నాయకులు, కార్యకర్తల కంటే వైసీపీ నాయకులు,కార్యకర్తల పనులే ఎక్కువగా జరుగుతున్నట్లు బహిరంగంగానే తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర బ్యూరో- ఏలూరు: అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యకర్తలకు తగు ప్రాధాన్యత ఇస్తాం..కార్యకర్తలను వేధించిన వారికి తగిన గుణ పాఠం చెబుతాం అంటూ తెలుగుదేశం పార్టీ నాయ కులు ఎన్నికల ముందు ఊదరగొట్టారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధించిన వారిపై చర్యలు తీసుకోవడం మానేసి అలా వేధించిన వారికే టిడిపిలో పెత్తనం ఇచ్చేలా వలసలు కొనసాగిస్తూ కొందరు నాయకులు రాజకీయం చేయడం పలువురు తెలుగు తమ్ముళ్ల మనసులను కలచివేస్తున్నది. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గంలోనూ నాయకుల మధ్య అనైక్యతతో కార్యకర్తలు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అధికారం వచ్చి 7నెలలు అవుతున్నా సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాలలో ఎటువంటి సమ స్యలు లేకుండా పరిష్కరించా ల్సిన అధిష్టానం మంటపెట్టి చలి కాగు తుందని పలువురు తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధిష్టానం దృష్టి సారించాలి

ఎక్కడైనా అధికారపక్షం, ప్రతిపక్షానికి పోటాపోటీ ఆరోపణలు, ప్రతి ఆరోప ణలు ప్రత్యారోపణలు ఉంటాయి. కానీ ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీ నిశ్శబ్దంగా ఉంటూ అధికార పార్టీ నాయకుల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరును గమనిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఒక్కొక్క నియోజకవర్గంలో ఒక్కొక్క సమస్య ఉన్నప్పుడు ▶మిగతా 2లో..

ప్రభుత్వ స్కీం వర్కర్లకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: దేశవ్యాప్తంగా ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్న పిలుపులో భాగంగా ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి డిఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి శ్రీనివాసడాంగే, కంకిపాటి బుచ్చిబాబు మాట్లా డుతూ గత 15 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు వేతనాలు పెంచలేదన్నారు. పని భారం పెంచుతూ నిత్యం నిత్యావ సర సరుకుల ధరలు, డీజిల్, గ్యాస్ ▶మిగతా 2లో..

ఉపాధ్యాయవృత్తి గౌరవప్రదమైంది

విశాలాంధ్ర - కాకినాడ : సమాజంలో ఏదైనా మార్పును తీసుకురాగలిగే కొద్ది వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి మొదటి స్థానంలో నిలుస్తుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్

పేర్కొన్నారు. కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనవరి 5 నుంచి 8 వరకు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ 17వ విద్యా వైజ్ఞానిక మహాసభకు మూడవరోజు మంగళవారం శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, బొర్రా గోపిమూర్తిలతో కలిసి కలెక్టర్ షణ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1974లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ▶మిగతా 2లో..

యువతకు స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇవ్వాలి

బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బిసి., ఎస్సీ కార్పోరేషన్ల యాక్షన్ ప్లాన్ కింద స్వయం ఉపాధి పథకాల మంజూరులో బ్యాంకర్లు వారికి కేటాయించిన రుణ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బ్యాంకర్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం బ్యాంకర్ల సమావేశం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంపొం దించేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. ఈ

కార్యక్రమం లో భాగంగా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల ఏర్పాటులో సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో బి.సి., కార్పొరేషన్ 2024-25 యాక్షన్ ప్లాన్ ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన యువతకు ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1901 స్వయం ఉపాధి పథకం యూనిట్లు ఏర్పాటుకు రూ.36. 49 కోట్లు మంజూరయ్యా యన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఓబిఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం ద్వారా 215 మంది యువతకు 4. 30 కోట్లతో యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయన్నారు.బీసీ నిరుద్యోగ యువకులకు 38 జనరిక్ మెడికల్ షాపులను రూ.3.04 కోట్లతో యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. యూనిట్ వ్యయంలో 50 శాతం బ్యాంకర్లు ▶మిగతా 2లో..

ఉపాధి హామీ అవకతవకలపై విచారణ చేయాలి

- టీడీపీలో వర్గ విభేదాలు
- పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగిన వివాదం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని లంపకలోవ గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం నిర్వహించిన సామాజిక తనిఖీ గ్రామసభ రసాభాసగా మారింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో బినామీ మస్తర్లు. గ్రామంలో లేని, మంచంపై నుంచి లేవలేని వేతన జీవుల పేరుతో వేతనాల చెల్లింపులు చేశారని, జరిగిన అవినీతి పై విచారణ చేపట్టాలని టీడీపీలో ఒక వర్గం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఒకానొక దశలో ఇరు వర్గాలు వాగ్వివాదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. గ్రామ సర్పంచ్ పంది మణికుమారి దొరబాబు

అధ్యక్షతన డీఆర్పీ శ్రీరామమూర్తి గ్రామసభను నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద సుమారు రూ.40 లక్షలతో 30 పనులు, పంచాయతీరాజ్ నిధులు రూ.8.19 లక్షలతో జరిగిన పనులను ఈనెల 4 నుంచి7 వరకు ఆడిట్ బృందం తనిఖీ చేసింది. ఈ పనుల వివరాలను డీఆర్పీ సభలో వెల్లడించారు. కర్రివాని చెరువు పనుల్లో రూ.31 వేలు అదనంగా వేతనాలు చెల్లించారు. గ్రామంలో మొత్తం 576 మస్తరు కాగితాలు ఉపయోగించగా మస్తర్లలో దిద్దుబాట్లు, ఒకరి కంటే ఎక్కువ మందికి ఒకరే వేలిముద్రలు వేసినట్టు గుర్తించారు. చేసిన పనులకు సంబంధించి ఒక్కటి కూడా శిలాఫలకాలు (బోర్డులు) ఏర్పాటు చేయలేదు. కొబ్బరి మొక్కల పెంపకంలో రూ.23 వేలు దుర్వినియోగమైనట్టు గుర్తించారు. ఉపాధి పనులకు పంచాయతీ తీర్మానాలు లేవని ప్రతీ 3వ శుక్రవారం నిర్వహించా ల్సిన సమావేశాలు జరగలేదని పూర్తి స్థాయిలో రిజిస్టర్ల నిర్వాహణ జరగలేదని తదితర విషయాల్ని డీఆర్పీ వెల్లడించారు. సభ ముగింపు దశ పనుల్లో జరిగిన అవకతవకలపై ▶మిగతా 2లో..

ఉత్తమ ఫలితాల సాధనలో

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంలో ప్రధానోపాధ్యాయులు కీలకపాత్ర వహించాలని జిల్లా పాఠశాల విద్యాధికారి కె. వాసుదేవరావు తెలియ చేశారు. నిరంతర అభ్యసనం ద్వారా మాత్రమే

మెరుగైన ఫలితాలు సాధ్యమన్నారు. మంగళవారం స్థానిక పిడింగొయ్యి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ఆవరణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయు లతో వార్షిక పరీక్షల నిర్వహణపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పాఠశాల విద్యాధికారి కె. వాసుదేవరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ▶మిగతా 2లో..

జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్న ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి. రమణారావు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని (లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్) ఇటీవల అందుకున్నారు. ఇండియన్ కాంక్రీట్ ఇనిస్టిట్యూట్ (ఐసిఐ) హైదరాబాద్ సెంటర్ నిర్వాహకులు సివిల్ ఇంజనీరింగ్ రంగంలో విశేష సేవలందించిన వారిని ఏటా గుర్తించి వారిని అవార్డులతో సత్కరించటం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా 2024 సంవత్సరానికి గాను సివిల్ ఇంజనీరింగ్ రంగంలో విశిష్ట సేవలందించిన ఆచార్యులు రమణారావును అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఐసిఐ హైదరాబాద్ సెంటర్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు చేతులమీదుగా రమణారావు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. అవార్డు గ్రహీత రమణారావుకు ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ లు డాక్టర్ జిఆర్కె శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎస్.జయరామ్, డాక్టర్ హిమబిందు, పలువురు విభాగాధిపతులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఐఎల్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర -నర్సాపురం: ఐఎల్ రూపొందించిన డైరీలు న్యాయవాదులకు, పోలీసులకు, ప్లీడర్ గుమాస్తాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, కోర్టు వాయిదాలు పోస్టింగ్ వేయడానికి ఉపకరిస్తుందని ఐఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెక్కంటి క్రాంతి కుమార్ అన్నారు. ఐఎల్ రూపొందించిన కోర్టు డైరీ-2025లను నర్సాపురం బార్ అసోసియేషన్ హాల్లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎల్ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రూపొం దించిన డైరీలో సమస్త విషయాలు పొందుపరచబడ్డాయని ప్రతి ఒక్కరూ డైరీని కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నర్సాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ, పాలకొల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.వి.సూర్యనారాయణ, చల్లా దానయ్య నాయుడు, మల్లెడి కాశీ, పులపర్తి హర్ష, సీనియర్ న్యాయవాదులు కానూరి స్వామి నాయుడు, పోలిశెట్టి బాబ్జీ, కానూరిబుజ్జి, నిడుమోలు జానీ, పాలకొల్లు ఏజిపి అడ్డాల దాసు తదితరులు పాల్గొన్నారు.

జీవో 91 రద్దు చేయాలని డిఆర్ఓకు వినతి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : సోషల్ ఆడిట్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 91 రద్దు చేయాలని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ మొగలి వెంకటేశ్వరరావు కు దళిత ఐక్యవేదిక భీమవరం శాఖ ఆధ్వర్యంలో ఒక వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సంబంధించి ఎస్సి జనాభా లెక్కలను తాజాగా సేకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎస్సీ ఉప కులాలకు సంబంధించి చేపడుతున్న కులగణాంక వివరాలు శాస్త్రీయంగా లేవని, అందులో చోటు చేసుకున్న తప్పులను సరిచేయాలని గంటా సుందరకుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టెం శుభకర్, జిడి కరుణాకర్, పిట్టా కరుణానందం, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

వేతనం ఇవ్వాలి
(1వ పేజీ తరువాయి)

ధరలు పెంచుతుందేతప్ప కార్మికుల వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు. అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గౌరవ వేతనాల బిల్లులు ప్రతి నెల 5వ తేదీ లోపు చెల్లించాలని, అంగన్వాడీ మినీ టీచర్లు అందరినీ మెయిన్ టీచర్లుగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు మెస్‌చార్జీలు పెంచాలని, ఆశా వర్కర్లను అర్హతను బట్టి సెకండ్ ఏఎన్ఎంగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర సమితి సభ్యురాలు సైదా, జిల్లా కార్యదర్శి గంధం అంజమ్మ, నెల్సన్ అమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కరాటం సీతామహాలక్ష్మి, మిడ్ డే మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుశీల, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

కీలకం
(1వ పేజీ తరువాయి)

ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు రివిజన్ టెస్టుల్లో సహాయ సహకారాలతో కార్యక్రమం విజయవంతం చేసి, తద్వారా జిల్లా ఉత్తీర్ణతా శాతం పెరుగుదలకు కృషి చేయాలన్నారు. 10వ తరగతితో పాటుగా మిగిలిన తరగతుల వార్షిక పరీక్షల నిర్వహణ, విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 10వ తరగతి విద్యార్థుల కోసం ఆదివారం ప్రత్యేక తరగతులు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ అందించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఈవోలు, ఎమ్ఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విచారణ చేయాలి
(1వ పేజీ తరువాయి)

సర్పంచ్ పంది మణికుమారి దొరబాబు, చక్కపల్లి బూరయ్య, సమ్మిటీ అమ్మిరాజు, చక్కపల్లి మందేశ్వరరావు తదితరులు డీఆర్వీకి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పనికి రాకుండా వేతనం తీసుకున్న వ్యక్తి ఫిర్యాదు చేయాలే తప్పా, ఫిర్యాదు చేయడానికి మీరెవరంటూ టిడిపిలో మరొక వ్యతిరేక వర్గం ఘర్షణకు దిగింది. వారి మధ్య అరుపులు, కేకలతో వాదోపవాదనలు మితిమీరడంతో ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం జోక్యం చేసుకుని ఇరువర్గాలను వారించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి బి. వీరబాబు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, సోషల్ ఆడిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతనివ్వాలి
(1వ పేజీ తరువాయి)

రుణాలుగా మంజూరు చేస్తారని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. ఎస్.సి. కార్పొరేషన్ 2024-25 యాక్షన్ ప్లాన్ ద్వారా షెడ్యూల్డ్ తరగతులకు చెందిన యువతకు స్వయం ఉపాధి పథకంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25. 91 కోట్ల రూపాయలతో 750 స్వయం ఉపాధి పథకం యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయన్నారు.బ్యాంకర్ల వద్ద దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు రుణాలు మంజూరు చేసేలా అధికారులు బ్యాంకర్లతో సమన్వయంతో పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.విజయరాజు, జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, బిసి కార్పొరేషన్ ఈడి పుష్పమణి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాశ్, ఎల్డిఎం నీలాద్రి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

గౌరవప్రదమైంది
(1వ పేజీ తరువాయి)

ఫెడరేషన్ స్వర్ణోత్సవ వేడుకలు కాకినాడలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తుల్లో ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారని తాను గట్టిగా నమ్ముతానని అన్నారు. తన తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారేనని, తమ ఇంట్లో పెళ్లిళ్ల ఇతర శుభ కార్యక్రమాలు, ఇంకేం జరిగినా టీచర్లకు ఆహ్వాన పత్రికలు అందించిన తర్వాతే మిగిలిన వారికి ఇవ్వనున్నట్టు తెలిపారు. చిన్ననాటి నుంచి ఉపాధ్యాయుల సాధక బాధకాలన్నీ స్వయంగా పరిశీలించానన్నారు. నోబెల్ పొజిషన్‌లో ఉన్న ఉపాధ్యాయులంతా ప్రతిరోజు ఒక మంచి సానుకూల దృక్పథంతో ముందడుగు వేయడం ద్వారా మరింత మందిని ప్రభావితం చేయడంతో పాటు ఈ సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, ఎస్ఐఎఫ్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యమునాతీరే!
(1వ పేజీ తరువాయి)

అధిష్టానం దృష్టిసారించి సమర్థవంతమైన నాయకులకు ఆయా నియోజకవర్గాలను అప్పజెప్పి కార్యకర్తలను ఒకే గూటికి వచ్చేలా చేస్తే భవిష్యత్తు బాగుంటుందని, అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించకుండా చోద్యం చూస్తే మాత్రం పరిస్థితి దారుణంగా తయారవుతుందని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నాయకులతోపాటు కార్యకర్తలు కూడా మీకు మీరే మాకు మేమే అనేలా తయారయ్యారని, ఇంకా నాలుగున్నర సంవత్సరం ప్రభుత్వం ఉంటుంది కాబట్టి ఆదిలోనే హంసపాదు అన్నట్లు పరిస్థితి తయారవ్వ కుండా అధిష్టానం ఆలోచించి త్వరితగతిన నిర్ణయం తీసుకొని అనేక నియోజక వర్గాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు.

ప్రతిపక్షం లేదు... స్వపక్షమే ప్రతిపక్షం

అధికార పక్షానికి రాష్ట్రంలో ప్రతిపక్షం లేదు. స్వపక్షమే ప్రతిపక్షంలో మారి సొంత పార్టీ నాయకుల పైనే దుమ్మెత్తిపోయడం నేడు కొనసాగుతున్న సరికొత్త రాజకీయం. ఎక్కడైనా ప్రతిపక్షం వారు అధికారంలో ఉన్న పార్టీపై, నాయకులపై ఆరోపణలు చేస్తారు. కానీ జిల్లాలో కుల, మత,ప్రాంత రాజకీయాలతో రాజకీయం ముడిపడిఉండటంతో ఎవరికి నచ్చిన దారిలో వారు వెళుతూ అవతలి వారిపై దుమ్మెత్తి పోస్తూ ముందుకు వెళ్లడం చూస్తే మరి రాజకీయ స్వలాభం కోసం నాయకులు ఏ దారిలో వెళుతున్నారో అంతుపట్టడం లేదని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్వలాభం కోసం కార్యకర్తలను వేధించిన వారిని ఇబ్బంది పద్దది వారు కానీ మేము కాదు అనేలా వ్యవహరిస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులకు కార్యకర్తల మనోభావాలు ఎలా తెలుస్తాయని, ఆది నుండి జండా మోసిన తెలుగు తమ్ముళు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పరిస్థితి చేయి దాటకముందే అధిష్టానం ఆలోచిస్తే అధికారం నిలబెట్టుకునే అవకాశం ఉంటుందని.. లేదంటే ఇతర రాష్ట్రాలలో మాదిరిగా ఒక్కొక్క ఎన్నికల్లో ఒక్కొక్కరికి అవకాశం వచ్చే విధంగా రాష్ట్రంలో కూడా అధికార మార్పిడి జరిగే అవకాశాలు మెండుగా ఉన్నట్లు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం ఇకనైనా పార్టీపై దృష్టి సారించి తెలుగు తమ్ముళ్ళ అసంతృప్తి చల్లార్చే విధంగా చర్యలు ఉండాలని, లేదంటే పాత కథ పునరావృతం అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాముకాటుకు మహిళ మృతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పాముకాటుకు మహిళ మృతి చెందిన సంఘటన కొయ్యలగూడెం పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ఆడమిల్లి ఆశాజ్యోతి (భర్త) చిరంజీవి, కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటారు. ఈమెకు ముగ్గురు కుమారులున్నారు. ఈమె కొయ్యలగూడెంలో సోమవారం కూలి పనికి వెళ్ళగా, మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బ్యారన్ పుల్లల్లో ఉన్న పాము తలపై కాటు వేయడంతో గమనించిన ఆమె పాము కరిచిందని తోటి మహిళలతో చెప్పగా, వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లడంతో అక్కడి వైద్యులు ఇంజక్షన్ చేసి జంగారెడ్డి గూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రికి వెళ్లిన తర్వాత ఇంజక్షన్ చేసి, ఈమెకు సీరియస్‌గా ఉన్నదని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని వైద్యులు చెప్పడంతో, పరిస్థితి విషమంగా ఉందని దగ్గరలో జంగారెడ్డి గూడెంలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ ఆమె మంగళవారం మృతి చెందింది. ఈమె మరణ వార్త విన్న ఎస్సీ కాలనీ ప్రాంత ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు.

జ్ఞానం పొందేందుకు వయసుతో నిమిత్తం లేదు

విశాలాంధ్ర-లింగపాలెం: జ్ఞానం పెంపొందించుకోవడానికి వయసుతో నిమిత్తం లేదని, ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని సంపాదించాలని ఎంపీడీవో వాణి తెలిపారు. లింగపాలెం వెలుగు కార్యాలయంలో వయోజనులకు విద్య నేర్పించే కార్యక్రమంలో భాగంగా పుస్తకాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం జ్యోతి, పంచాయతీరాజ్ విస్తరణ అధికారి రత్నకుమార్, పంచాయతీ రాజ్ ఏఈ జగన్నాథరావు, మండల పరిషత్ పరిపాలన అధికారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆచార వ్యవహారాలు, ఆరోగ్యం పరిశుభ్రత, పిల్లల పెంపకం, చట్టాలపై అవగాహన, ఆర్థిక అభివృద్ధి, డిజిటల్ పరిజ్ఞానం తదితర అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన వయోజన విద్యా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి నియమించిన వివోఏ లకు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా వయోజన కోసం ముద్రించిన అక్షర వెలుగు పుస్తకాలను పంపిణీ చేశారు.

రీ సర్వే ప్రాజెక్టుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- పాలకోడేరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రాజెక్టుపై అవగాహన ర్యాలీని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పాలకోడేరు మండలం శృంగ వృక్షం గ్రామంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల తహసిల్దారు ఎన్. భారతి విజయలక్ష్మి రెవిన్యూ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే శాశ్వత పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ రీస్ సర్వే ప్రాజెక్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమాన్ని రెవిన్యూ పరంగా ఇబ్బందులు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జంగం సూరి బాబు, మాజీ ఉపసర్పంచ్ కలిదిండి కృష్ణంరాజు(బుజ్జి), కూటమి నాయకులు, సంబంధిత రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలి

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: పెరిగిన ధరలకు అనుగుణంగా స్కీం వర్కర్లకు జీతాలు పెంచాలని ఏఐటియుసి నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ కమిటీ పిలుపుమేరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూలు ఆయాలు సంయుక్తంగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు పదివేల రూపాయలు వేతనం చెల్లించాలన్నారు. ప్రతి విద్యార్థికి 30 రూపాయలు మెస్ బిల్లు చెల్లించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న పాఠశాల ఆయాలను, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డు, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతినెల బిల్లులను పెండింగ్ లేకుండా చెల్లించాలని పుల్లారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అంజుమ్మ, తాహిరున్నిసా, వెంకటేశ్వరమ్మ, లక్ష్మి, శోభ పాఠశాల ఆయాలు ఎం. కుమారి, దుర్గ, లక్ష్మి, మరియమ్మ, రమణమ్మ, రేణుక, దేవ మాత, నూర్జహాన్, పి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

మాలల భవన నిర్మాణానికి సహకరిస్తా

ఎమ్మెల్యే బడేటి చంటి

రూ.1 లక్ష సొంత నిధులు మంజూరు

విశాలాంధ్ర-ఏలూరు: మాలల సంఘ భవన నిర్మాణానికి తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జన్మభూమి పార్క్ వద్దగల మాలల సంఘ భవనాన్ని ఏలూరు శాసన సభ్యులు బడేటి చంటి సందర్శించారు. తొలుత తన సొంత నిధులనుండి రూ.1 లక్ష నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణంలో తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. మాలల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు సుమతి బాలాజీ,ఎస్సీ సెల్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - గణపవరం: రాబోయే సంక్రాంతి పండుగకు ప్రజలు ఎలాంటి జూద క్రీడలు, కోడి పందాలు, గుండాట, పేకాటలు నిర్వహించొద్దని నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని గణపవరం తహసిల్దార్ వైకె.వి అప్పారావు అన్నారు. మంగళవారం గణపవరం మండలం సరిపల్లె గ్రామపంచాయతీ వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు గ్రామ సర్పంచ్ చనుమూరి లక్ష్మి భవాని అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోడి పందాలు నిర్వహించవద్దని జూదాలు ప్రోత్సహించకుండా ప్రజలు మంచిగా పండుగ జరుపుకోవాలన్నారు. జూదం ఆడుట వలన కుటుంబాలు నష్టపోకుండా ఉండేటట్లు అందరూ మంచి వాతావరణంలో సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకోవాలని ఆయన కోరారు. పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ చింతకాయల నారాయణ, ఈ ఓ పి ఆర్ డి పల్లి వెంకట సత్యనారాయణ, సరిపల్లె పంచాయతీ కార్యదర్శి దైవాలు రామాంజనేయులు, విఆర్ఓ వేణుగోపాల్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్యను పెంచండి

మునిసిపల్ ఆర్జేడీకి ఏఐటీయూసీ వినతిపత్రం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్యను పెంచాలన్న మునిసిపల్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తామని మునిసి పల్ పరిపాలనా శాఖ రీజనల్ డైరెక్టర్ సి. హెచ్. నాగనరసింహారావు హామీ ఇచ్చారు. మునిసిపల్ పరిపాలనాశాఖ ప్రాంతీయ సమీక్షా సమావేశం కోసం మంగళవారం తాడేపల్లిగూడెం వచ్చిన సి. హెచ్. నాగ నరసింహారావును ఏఐటీయూసీ అనుబంధ మునిసిపల్ అండ్ పంచా యతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఆర్జేడీని కలిసిన వారిలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, ఏరియా కమిటీ నాయకులు అల్లం కుమారస్వామి, బి.శివశంకర్, ధనాల రవి, అల్లం నరేంద్ర, రౌతు రాజేష్ ఉన్నారు. కొత్త ప్రాంతాల అభివృద్ధితో పట్టణ విస్తీర్ణం పెరిగిందని, రోడ్ల,డ్రైనేజీల పొడవు పెరిగిందని, అందుకు సరిపడ సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందిపై పనిభారం పెరిగిందని యూనియన్ నాయకులు ఆర్జేడీ దృష్టికి తీసుకు వెళ్లారు. తాడేపల్లి గూడెం పట్టణంలో పెరిగిన అవసరాలకు అనుగుణంగా, పారిశుద్ధ్య సేవల మెరుగుదల కోసం వార్డుకు ఇద్దరు చొప్పున కనీసం 70 మంది కార్మికులను కొత్తగా నియమించాలని,చెత్త సేకరణకు మరో పది ట్రాక్టర్లను కొనుగోలు చేయా లని యూనియన్ నాయకులు కోరారు. దీనికి ఆర్జేడీ సానుకూలంగా స్పందించారు. పట్టణంపై తనకు అవగాహన ఉందని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని యూనియన్ నాయకులకు తెలిపారు.

ఇళ్ల స్థలాల కొనుగోలుపై దర్యాప్తు చేయాలి

విశాలాంధ్ర-లింగపాలెం: గత ప్రభుత్వ పాలనలో ఇళ్ల స్థలాలకు కొనుగోలు చేసిన భూముల వ్యవహారంలో అక్రమాలు జరిగాయని వీటిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయకుల చక్రధరరావు అధికారులను కోరారు. మఠం గూడెంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో నిరుపేదలకు ఇళ్లను నిర్మించుకునేందుకు కొనుగోలు చేసిన స్థలాలలో పేదలకు అన్యాయం జరిగిందని అన్నారు. లబ్ధిదారులకు ఉపయోగం లేని స్థలాలను కొనుగోలు చేశారని, ఈ స్థలాలు కొనుగోలు వల్ల విక్రయదారులు, కొందరు అధికారులు ఆర్థికంగా లాభపడ్డారని విమర్శించారు. లింగపాలెం మండలంలో, చింతలపూడి నియోజకవర్గంలో, జిల్లాలో ఇళ్ల స్థలాల కోసం భూములు కొనుగోలు చేసిన వ్యవహారంలో ఇప్పటి అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని కోరారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడి చేయాలని తెలిపారు. కోట్లు ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన స్థలాలు ఇళ్ల నిర్మించుకునేందుకు వీలుగా లేవని దీంతో ఆ ప్రాంతానికి వెళ్లి ఇళ్ళను నిర్మించుకునేందుకు లబ్ధిదారులు సాహసం చేయలేకపోయారని పేర్కొన్నారు. సౌకర్యాలు లేని ప్రాంతాలలో నిర్మాణాలు చేపట్టలేని లబ్ధిదారులకు సౌకర్యాలు ఉన్న ప్రాంతాలలో స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ విక్రయాలపై అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కలెక్టర్ వెట్రి సెల్వికి స్థలాల కొనుగోలు వ్యవహారం పై ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. స్థలాలు కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వనిధులు వృధా అయ్యాయని, ఇల్లు లేని నిరుపేదలకు ప్రయోజనం చేకూరలేదని ఆరోపించారు. వీటిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే అధికారులపై నమ్మకం ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు తీసుకునే చర్యలను బట్టి భవిష్యత్తు ప్రణాళిక ఉంటుందని ఈయన వివరించారు.

ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

విశాలాంధ్ర- వీరవాసరం: ప్రణాళికాబద్ధంగా చక్కగా చదువుకుని విద్యార్థినీ విద్యార్థులందరూ 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ అన్నారు. స్థానిక మద్దాల రామకృష్ణమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న 120 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల జూనియర్ అసిస్టెంట్ బోను దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారంతో ఎస్టీయూ తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జె.శ్రీనివాస్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ఈ రెండు నెలలు కీలకమని అందరూ ఈ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాల న్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫణికుమార్, భాను కుమారి, పద్మజారాణి, వెంకటేశ్వరరావు చక్రవర్తి, కనకలక్ష్మి, శ్రీనివాస్, అడ్డాల కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి -ఎపిటిఎఫ్

విశాలాంధ్ర -భీమవరం: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను విడుదల చేయకపోవడం దారుణమని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం, ప్రధాన కార్యదర్శి బీ.వీ.నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్, ఏపీ జి ఎల్ ఐ, పీఎఫ్ లోన్లు, మధ్యంతర భృతి సంక్రాంతి కానుక ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-ఏలూరు: రంగోత్సవ్ 2024- 25 విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలు బుధవారం నల్లజర్ల మండలం దూబచర్ల జిల్లా విద్యా శిక్షణ సంస్థలో జరుగుతాయని కళాశాల ప్రధానాచార్యులు ఎం. కమల కుమారి తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రభుత్వ,జిల్లా పరిషత్ ,మునిసిపాలిటీ,ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో ఆరు నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పోటీలు జరుగుతాయని తెలిపారు. క్విజ్, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్, రంగోలి, జానపద నృత్యాలు, డిజిటల్ కాలేజ్, స్లోగన్ రైటింగ్,రోల్ ప్లే అంశాలలో పోటీలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 995 181 73 59 నెంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

శ్రీవారి హుండీల ఆదాయం రూ. 3కోట్ల 61లక్షలు

విశాలాంధ్ర- ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి హుండీలను మంగళవారం లెక్కించారు. ఇన్‌చార్జ్ ఆలయ కార్య నిర్వా హణాధికారి వేండ్ర త్రినాధరావు తెలిపిన వివరాలు ప్రకారం గడచిన 40 రోజులకు నగదు రూపేణా రూ.3,85,61,549, బంగారం 383గ్రాములు, వెండి 12కేజీలు లభించాయన్నారు. వీటితోపాటు వివిధ దేశాల కరెన్సీ లభించాయన్నారు. లెక్కింపులో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువత సాంప్రదాయ క్రీడల పట్ల మక్కువ చూపాలి

విశాలాంధ్ర - కలిదిండి: భవిష్యత్ తరాల కోసం యువత సాంప్రదాయ క్రీడల పట్ల మక్కువ చూపాలని ఎస్ఐ వి. వెంకటేశ్వరరావు అన్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో మంగళవారం కోరుకొల్లు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలకు హాని కలిగించే పేకాట, కోడి పందాలకు పండగ రోజుల్లో దూరంగా ఉండి సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, కోకో,బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడలలో పోటీలు నిర్వహించి యువత సాంప్రదాయ క్రీడలలో పాల్గొనేలాగా ప్రోత్సహించాలని తెలిపారు. కొంతమంది దురాశపరులు పేకాట కోడిపందాలు నిర్వహిస్తూ భవిష్యత్ తరాల వారికి హాని కలిగించే లాగా ప్రవర్తిస్తున్నారని అటువంటి ఆటలకు ఎవరూ కూడా వెళ్లకుండా దూరంగా ఉండాలని, పేకాట కోడిపందాలు నిర్వహణ చేసిన లేదా పాల్గొన్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యకు పదో తరగతి మొదటి మెట్టు

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: పదోతరగతి పరీక్షలకు నూరు శాతం విద్యార్థులు హాజరవ్వాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం

కలెక్టర్ ఛాంబర్ నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 249 ప్రభుత్వ, జిల్లా పరిషత్ హైస్కూళ్ల లోని పదోతరగతి విద్యార్థులతో మార్చి నెలలో నిర్వహించే పదోతరగతి పరీక్షలకు సంబంధించిన అంశాలపై విద్యార్థినీ,విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి,వారిలో పరీక్షలంటే ఉన్న భయాన్ని పోగొట్టి,వారిలో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 23 వేల మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు జిల్లాలో పరీక్షలకు హాజరుకానున్నారని,నూరుశాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పదోతరగతి పరీక్షల ఉత్తీర్ణతలో రాష్ట్రంలో ఏలూరు జిల్లా ప్రథమస్థానం సాధించేలా విద్యార్థులను సమాయత్తం చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పరీక్షలకు ఇంకా 60 రోజులు ఉన్నాయని, భయపడకుండా రెండు నెలలు ఉపాధ్యాయులు ఇచ్చిన సూచనలు పాటిస్తే తప్పకుండా అందరూ ఉత్తీర్ణులు అవుతారని కలెక్టర్ తెలిపారు. ఇంజనీరింగ్,డాక్టర్, కలెక్టర్ తదితర ఉద్యోగాలకు ముందుమెట్టు పదోతరగతి ఉత్తీర్ణతేనని వీటిలో మంచి మార్కులు సంపాదిస్తే భవిష్యత్ 20 సంవత్సరాల్లో మీరు కోరుకున్న ఉన్నత విద్యను పొందవచ్చని చెప్పారు. కొన్ని పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఈ రెండు నెలల్లో ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేకమైన శ్రద్ధచూపి ఉత్తీర్ణత పొందేలాగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, ప్రభృతులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులు ఆలోచించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె. హబీబ్ భాష

పేర్కొన్నారు. స్థానిక టొబాకో బోర్డు వద్ద మంగళవారం పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంట సాగు విధానంపై ఏలూరు జిల్లా స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్.కె.హబీబ్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పొగాకు పంట వలన కలిగే నష్టాన్ని రైతులు గమనించి ప్రత్యామ్నాయ పంటలను పండించాలని పలు సూచనలను రైతులకు సూచించారు. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త మాట్లాడుతూ మొక్కజొన్న, నూనె గింజలు, పంటల గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ కవోర్డ్ రీజినల్ మేనేజర్ ప్రసాద్, వ్యవసాయ సహాయ సంచాలకులు బుజ్జిబాబు, మండల వ్యవసాయ అధికారి చెన్నకేశవులు, కెవిఎన్ పోచారావు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా సమాఖ్య పాలకవర్గం

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో నూతనంగా ఎన్నికైన జిల్లా సమాఖ్య, ఏలూరు జిల్లా పాలకవర్గ సభ్యులు మంగళ వారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ కె.

వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసే ఉత్పత్తులు మార్కెటింగ్ జరిగేలా చూడాలని,ఉల్లాస్ కార్యక్రమంలో పాల్గొని వయోజన విద్యకు మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. విజయరాజు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు పూసం గంగా రత్నం, ఉపాధ్యక్షురాలు ఆవుల స్వర్ణ కుమారి, కార్యదర్శి తోట కృపామణి, సహాయ కార్యదర్శి సయ్యద్ సుల్తానా, కోశాధికారి గోళ్ళ శాంత కుమారి ప్రభృతులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలివ్వాలి-సీపీఐ

విశాలాంధ్ర -భీమవరం: ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు సొంత గృహం లేక అద్దెలు చెల్లించలేక తీవ్ర

ఇబ్బందులెదుర్కొంటున్న నిరు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. మంగళవారం తాడేరు వంతెన, గాంధీనగర్ ప్రాంతాల్లో పేదలకు ఇళ్ళ స్థలాల దరఖాస్తులు పంపిణీ చేసి దరఖాస్తులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇళ్ళు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయిస్తామన్న వాగ్దానం అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న నివేశన స్థలాల లబ్ధిదారులకు పట్టణాల్లో సెంటుకు బదులుగా రెండు సెంట్లు, గ్రామాల్లో సెంటున్నరకు బదులు మూడు సెంట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ నెరవేర్చాలని కోరారు. గృహ నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు మంజూరు చేయాలన్నారు. సీపీఐ నాయకులు వై.వి.ఆనంద్, ఎం.లక్ష్మీపతి, వాసర్ల ప్రభాకర్, పెచ్చెట్టి నాగరాజు, కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు దితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కులగణనపై 12 వరకు అభ్యంతరాల స్వీకరణ

విశాలాంధ్ర -ఏలూరు: ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ కె. వెట్రిసెల్వి మంగళవారం తెలిపారు. ఎస్‌ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు జనవరి 12వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 16వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 20వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అంధులకు అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ

దివ్యాంగులకు అన్ని విధాలా అండగా ఉంటాం

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర -ఏలూరు: అంధులకోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిని రూపొందించిన లూయిస్ బ్రెయిలీ అక్షర ప్రదాత అని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో

వివిధ ప్రతిభా వంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో బ్రెయిల్ లిపిలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా అంధులతో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు అంధులకు వాకింగ్ స్టిక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అంధులు పాటలు పాడి అందరినీ అలరించారు. అంధుల సంక్షేమ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ రవీంద్ర బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల లిపిని కనుగొనడం గొప్ప విషయమని ఆ లిపిని ఉపయోగించుకొని చాలామంది ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పట్టుదలకు మారుపేరు అయిన లూయిస్ బ్రెయిలీ వైకల్యాన్ని జయించిన మహనీయుడని పేర్కొన్నారు. అంధులకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన మహోన్నతుడన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఆరు వేల రూపాయలవరకు పెన్షన్ సొమ్ము పెంచి వారి కళ్లలో వెలుగు నింపిందన్నారు. దివ్యాంగుల సంక్షేమ ఉద్యోగుల సంఘ నాయకులు వీరభద్రరావు మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి చూపుతున్న ఆదరణ మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడిఆర్. విజయరాజు, పూర్వపు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, ప్రస్తుత అసిస్టెంట్ డైరెక్టర్ బి. రామ్‌కుమార్, దివ్యాం గుల సంక్షేమ ప్రతినిధులు వీరభద్రరావు, రాధారాణి, పలువురు అంధ ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు పటిష్ట రక్షణ చర్యలు తీసుకోండి

న్యాయ సేవాధికార సంస్థ

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఉమ్మడి పశ్చిమగోదావరి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఆదేశించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని పెదపాడు మండలం వట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను కార్యదర్శి రత్న ప్రసాద్ సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యత, విద్యార్థుల వసతి గదుల పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచాలన్నారు. రక్షణ కోసం మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం విద్యార్థులకు చట్టాల పైన అవగాహన కలిగించారు. ప్రతి వ్యక్తి విద్యార్థి దశ నుంచే చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని ఇది వారికి మరింత రక్షణ కల్పిస్తుందని సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా న్యాయ సహాయం అవసరమైన 15100 సంప్రదించవచ్చని సూచించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలు కె.శ్రీ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏ వస్తువును కొన్నా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, వస్తు లోపమైన, సేవలలో లోపమైన జిల్లా వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కె.సునీత, పాఠశాల ప్రిన్సిపల్ డి.ఝాన్సీ, లైబ్రేరియన్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి రైతుల కృతజ్ఞతలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో బయ్యనగూడెం గ్రామంలో ఇటీవల పాటిమీద ఉన్న పొలాలలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేసే

ట్రాన్స్ఫార్మర్ చోరీకి గురైంది. ఈ విషయాన్ని స్థానిక రైతులు పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావుకు తెలియ చేశారు. రైతులు వ్యవసాయం చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్‌కు రామారావు తెలియజేయగా, ఎంపీ విద్యుత్ ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో రైతులకు ట్రాన్స్ఫార్మర్ను విద్యుత్ అధికారులు అంద జేశారు. ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపినట్లు మండల టిడిపి అధ్యక్షులు పారేపల్లి నరేష్ పేర్కొన్నారు.

పౌర సరఫరాను సక్రమంగా నిర్వహించేందుకు సహకరించండి : జేసీ

విశాలాంధ్ర-ఏలూరు: సివిల్ సప్లై సక్రమంగా నిర్వహించేందుకు డీలర్లంతా కృషి చేయాలని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.

ధాత్రిరెడ్డి సూచించారు. ఏలూరు జిల్లా డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళవారం ఏలూరు జిల్లా అధికారులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత డిఎస్ఓ సత్యనారాయణ రాజు, పౌర సరఫరాల జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి,ఏఎస్ఓ ప్రతాప్ రెడ్డి లను కలిసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో జిల్లా ముఖ్య కార్యదర్శి అత్తలూరి ఉదయశ్వరరావు, ఉపాధ్యక్షుడు కొలుసు లక్ష్మణరావు , కోశాధికారి కె. నాగరాజు, జాయింట్ సెక్రెటరీ బి. కోటేశ్వరరావు, గిరి, నూజివీడు ఏసు,మహిళా అధ్యక్షురాలు పిల్లా రాజరాజేశ్వరి, హరికృష్ణ, భాషా తదితరులు ఉన్నారు.

శబ్దాల జోరు.. ప్రజలు బేజారు

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలో నానాటికీ శబ్దాల జోరు పెరుగుతుంది. దీంతో ప్రజలు, విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. పండుగ నెల కావడంతో తెల్లవారుకుండానే వివిధ ఆలయాలపై మైకుల ద్వారా పాటల మోత మారుమ్రోగుతోంది. దీంతో ఆ చుట్టుపక్కల నివసించే ప్రజలు ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడే వ్యక్తులు ఆ సౌండ్‌కి నిద్ర పట్టక నానా యాతన పడుతున్నారు. దేవాలయాలపై మైకుల ద్వారా వస్తున్న కాలుష్యంతో రోగులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ విషయమే కొవ్వూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఆరోజు మాత్రం సౌండ్ తగ్గిస్తున్నారు. మర్నాడు నుంచి సమస్య షరా మామూలే. ఈమధ్య టెక్నాలజీ ప్రభావంతో కూరగాయలు, ఇతర వస్తువులను తమ వద్ద ఉన్న వస్తువుల వివరాలను మైకులులో రికార్డు చేసి మోటార్ సైకిల్ ముందు బాగాల్లో అమర్చి పెద్ద సౌండ్ చేస్తు తిరుగుతున్నారు. రాత్రంతా వివిధ ఫ్యాక్టరీలలో విధులు నిర్వహించి ఉదయం ఇంటికి వచ్చి పడుకునే చిరుద్యోగులు నిద్ర పట్టక విలవిల ఆడుతున్నారు. దీనికి తోడు కొవ్వూరు పక్కనే రాజమండ్రి మహానగరం ఉండడంతో సాయంత్రం ఆరు గంటలు అయ్యే సరికి విద్యార్థులను తీసుకుని కార్పొరేట్ పాఠశాలల బస్సులు కొవ్వూరు వస్తున్నాయి. దీంతో గ్యాస్ హారన్లు కొట్టడంతో పట్టణమంతా గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులు కల్పించుకొని శబ్ద కాలుష్యాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - సామర్లకోట : సంక్రాంతి సంబరాలను స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో మంగళవారం ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులకు రంగ వల్లుల పోటీలను స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్, కమిషనర్ విద్య, వార్డ్ కౌన్సిలర్ బలుసు వాసులతో కలిసి ప్రారంభించారు. చక్కటి సృజనాత్మకతతో విద్యార్థులు తమ రంగోలిలతో ఆకట్టుకున్నారు. అనంతరం భోగి మంటను సర్కిల్ ఇన్స్పెక్టర్ భగవాన్ వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున పట్టణంలో ఎస్‌పి విక్రాంత్ పాటిల్, డిఎస్‌పి వారి ఆదేశంతో వార్డ్ కౌన్సిలర్ బలుసు వాసు చొరవతో ఈ సంబరాలను ఈ పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండాలని కోరారు. అవసరమైతే పోలీసు వారి సహకారం తీసుకోవాలని సిఐ కోరారు. అనంతరం రంగవల్లుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. పండగ వాతావరణంలో సంక్రాంతి సంబరాల నిర్వహణ పట్ల కౌన్సిలర్ వాసు అభినందనలు తెలిపారు. ఈ సంబరాల నిర్వహణకు తమ స్కూల్‌కు అవకాశం ఇవ్వడం పట్ల హెచ్ఎం సాయి రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టరు బదుగు శ్రీకాంత్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అడబాల కుమార స్వామి, స్థానిక యువ నాయకులు నిమ్మకాయల కిరణ్ కుమార్, ఎస్ఎంసి వైస్ చైర్పర్సన్ ఇంజరపు సునీత, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం, టీచర్లు జి గోవిందు, కే అరుణ, ఏఎల్‌వి కుమారి, కెవివి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలు అమలు చేయాలి

విశాలాంధ్ర - ఆలమూరు : యజమానులు పని ప్రదేశాల్లో కార్మిక చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలని మండపేట సహాయ కార్మిక అధికారి కాశీ శివ నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. కార్మిక శాఖ ఆన్‌లైన్ తనిఖీ విధానంలో భాగంగా మంగళవారం ఆయన మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటుక బట్టీల్లో తనిఖీలు నిర్వహించారు. ఇటుక బట్టి యజమానులు నిర్వహించాల్సిన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో పరిశీలించారు. అనంతరం రిజిస్టర్ల నిర్వహణలో ఉన్న లోపాలను సరి చేసుకోవాలని వారికి ఆదేశించారు. కార్మిక సంక్షేమ నిధికి తమ వద్ద పని చేస్తున్న కార్మికుడికి రూ.100 చొప్పున బ్యాంకులో కానీ, ఆన్‌లైన్ విధానంలో కానీ చెల్లించాలని, ఫారం ఎఫ్ పూర్తి చేసి నగదు కట్టిన చలానా జతపరిచి ఆ వివరాలను కార్మిక శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. కార్మికులకు ఈ శ్రమ కార్డులను, పింఛను స్కీమును అమలు చేయాలని యజమానులకు తెలిపారు. కనీస వేతన చట్ట ప్రకారం జీతాలు చెల్లించి రిజిస్టర్లు రాయాలని సూచించారు. కార్మికులకు ఉద్యోగ నియామక ధ్రువపత్రాలు ఇచ్చి వాటి నకళ్ళను ఆఫీసులో ఇవ్వాలన్నారు. తనిఖీ చేసిన ఇటుక బట్టీల్లో బాల కార్మికులు ఎవరూ లేరని, ఎవరైనా బాలలను పనిలో చేర్చుకోవాలని కోరినా అంగీకరించకుండా బాల కార్మిక నిషేధ చట్టం అమలు చేయాలని తెలిపారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీలక్ష్మి సత్తిబాబు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించుట జరిగింది. ముఖ్య అతిథిగా జడ్పీటీసీ వై సుబ్బారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎం అనుపమ ప్రారంభించి వివిధ అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అగ్రికల్చర్ ఏవో రాజేష్ మాట్లాడుతూ దాళ్వా పనులు ముమ్మరంగా సాగుతున్నాయని రైతులు సుడోమోనస్ మందును మూడు దఫాలుగా వాడుకుంటే దుబ్బుకుల్లు తెగులు రాకుండా ఉంటుందని ఆయన తెలిపారు. డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ సీజనల్గా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఎలక్ట్రికల్ సాన ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ప్లేట్లు అమర్చుకునేందుకు ఒక యూనిట్‌కి 78,000 వరకు ఖర్చు అవుతుందని దీనిలో సబ్సిడీ వస్తుందని ఎవరికైనా అవసరమైతే సంప్రదించవచ్చన్నారు. హౌసింగ్ సంబంధించి మార్చి తర్వాత కొత్త రుణాలు అందించడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ వేములవాడక గ్రామంలో వాటర్ ట్యాంక్ సంబంధించి తల పరిశీలన చేసేందుకు గ్రామంలో ఉన్న గ్రామ కంట భూములను వీఆర్వోలు పరిశీలించి తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వర్ధన్, పంచాయతీరాజ్ జేఈ శైలజ, ఎంఈఓ కృష్ణవేణి, హౌసింగ్ ఏఈ నగేష్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుదుచ్చేరి గవర్నర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - యానాం : యానాం, పుదుచ్చేరి నుండి రాజమండ్రి చేరుకున్న పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాస్ నాదన్‌కు రాజమండ్రి విమానాశ్రయం వద్ద ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునుస్వామి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాజమండ్రిలో బసచేసి బుధవారం ఉదయం యానాంకు రోడ్డు మార్గాన బయలుదేరనున్న గవర్నర్ కైలాస్ నాదన్.

కత్తెర పురుగు నివారణపై అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం, యర్రంపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండలం వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వనరులు కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సిహెచ్ హరి హజ్రరై ఈ-పంట నమోదు రబీ-2024-25 తప్పనిసరిగా చేయించుకోవాలి ఏఓ అన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం సర్పంచ్ పోసిన బాబూరావు, డిఆర్సి ఏవో సంజీవ్, యర్రంపాలెం విఆర్వో బాబా, ఏఈవొ చంద్రమౌళి, విహెచ్ఏ సాయికిరణ్, విఏఏ సుమిత్రా మరియు రైతులు పాల్గొన్నారు.

'రంగోత్సవ్'లో జడ్పీ విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర - కడియం : బొమ్మూరులో జరిగిన రంగోత్సవ్ 2024-25 జిల్లా స్థాయి పోటీలలో కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు చెందిన పలువురు విద్యార్థులు బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సత్యనారాయణ తెలిపారు. బొమ్మూరు డిఐఈటి ప్రిన్సిపాల్ జయశ్రీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము జరిగింది. డిజిటల్ కంప్యూటర్స్ కేటగిరిలో వై. యోగి సత్య ప్రియాంక మొదటి ప్రైజ్ సాధించగా, రంగోలిలో ఎస్. ప్రియదర్శిని, ఎస్.కుసుమ శ్రీలక్ష్మి అనుష్క రూప సత్యశ్రీలు ద్వితీయ బహు మతి సాధించారు. ఫోక్ డాన్స్‌లో కే. స్నేహ అక్షయ ద్వితీయ స్థానం, స్లోగన్స్‌లో ఎం. వీర దుర్గానందిని ద్వితీయ స్థానం, డ్రాయింగ్ లో వి.హేమ శృతి ద్వితీయ స్థానం, క్విజ్‌లో శశికళ ద్వితీయ స్థానం, హ్యాండ్ రైటింగ్‌లో టి.శివ నాగ తేజశ్రీ ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు అభినందనలు తెలియజేశారు.

క్రీడలతో మానసిక వికాసం: ఎంపీపీ

విశాలాంధ్ర - రాజోలు : ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక పటుత్వం కలుగుతుందని రాజోలు ఎంపీపీ కేత శ్రీనివాస్ అన్నారు. ఆటలతో ఆరోగ్యం పేరిట రాజోలు బాలురు ఉన్నత పాఠశాల వద్ద మంగళవారం ఆయన మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో చదువు ఎంతో ముఖ్యమో క్రీడలకు అంత్యే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు గ్రామ సర్పంచ్ రేపు జ్యోతి, వైస్ ఎంపీపీ పాలమూరు శ్యాంబాబు, ఇంటిపేరు ఆనందరాజు, ప్రత్యేక అధికారి బుజ్జి రాజు, ఇంచార్జ్ ఎంపీడీవో మామిడి శెట్టి వెంకట సత్యనారాయణ, విద్య కమిటీ చైర్మన్ ప్రెస్సింగ్ ఏసుబాబు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై పోలీసులు దాడి

విశాలాంధ్ర - ఆలమూరు : మండల పరిధిలోని మడికి, చిలకలపాడు గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరలపై పోలీసులు దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని మడికి, చిలకలపాడు గ్రామ శివారులో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ తన సిబ్బందితో కలిసి దాడి చేసామన్నారు. ఈ దాడిలో జూదరులు 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 18300 నగదును, 104 ప్లే కార్డులను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసామన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శ్రీ సాయి శ్రీ మల్టీ స్పెషల్ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యంగా ఆర్థో సమస్యలపై డాక్టర్ కె.వి బాలసుబ్రమణ్యం వైద్య పరీక్షల నిర్వహించి అవసరమైన మందులు రోగులకు ఉచితంగా అందజేశారు. 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి కోఆర్డినేటర్ తలసిల సాయి కిరణ్ వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలో బొబ్బర్లంక గ్రామానికి చెందిన జెట్టం జ్యోతిర్మయి (20) మూడు సంవత్స రాల క్రితం వివాహం అయ్యింది. ఒక సంవత్సరం కాపురం చేసిన తర్వాత విడిపోయి విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరంలో కుట్టు మిషన్ నేర్చు కోవడానికి వెళుతూ ఉంది. ఎప్పటి లాగానే ఉదయం ధవలేశ్వరం వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. మహిళ అన్న సతీష్ కుమార్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా కనిపించకపోవ డంతో మంగళవారం ఆత్రేయపురం స్టేషన్‌లో రిపోర్ట్ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము తెలిపారు.

ఆటో డ్రైవర్లకు అండగా ఉంటా : ముదునూరి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఆటో డ్రైవర్లకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి రాజు అన్నారు. ధర్మవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొట్నాల మధు ఇటీవలే కాలంలో ప్రమాదవశాత్తు గాయపడటంతో మురళీ కృష్ణంరాజు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎంఎంఆర్ ట్రస్ట్ నుంచి కొట్నాల మధుకి 5000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి, కోలా తాత బాబు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గోపాలపురం : మొక్కజొన్న గింజలు ఆడే యంత్రం ప్రమాదవశాత్తు తల మీద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గోపవరం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కే సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోపవరం గ్రామంలో కొత్ర లక్ష్మణరావు (46) మొక్కజొన్న గింజలు ఆడే యంత్రాన్ని తీసుకొని వెళుతుండగా కాలుజారి పడటంతో తను తీసుకొని వెళుతున్న యంత్రం తన తలపై పడడంతో తీవ్ర గాయం పాలైన లక్ష్మణరావు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు లక్ష్మణరావుకు కుమార్తె కుమారుడు సంతానమని ,మృతుడి భార్య కొత్రా మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లా ఖ్యాతిని ఇనుమడింపచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - అల్లవరం : విద్య, క్రీడలలో ఉత్సాహంగా పాల్గొని, పోటీతత్వాన్ని అలవర్చుకొని జిల్లా యొక్క ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇనుమడింపచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ విద్యార్థినీ, విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మండల పరిధిలోని కొమరగిరిపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కోనసీమ క్రీడ ఉత్సవాల పోటీలను ప్రారంభించి క్రీడా కార్యక్రమాల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొని క్రీడా ప్రతిభను, క్రీడా స్ఫూర్తిని చాటుతూ కోనసీమ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు గడింప చేయాలన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలపై ఆసక్తిని కనబరిచేందుకు ఈ కోనసీమ క్రీడోత్సవాలు ఆటలతో ఆరోగ్యం కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. అథ్లెటిక్స్ బ్యాట్మెంటన్, క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో 4, 5, 6 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. 7, 8, 9 తరగతుల విద్యార్థిని విద్యార్థుల మండల స్థాయిలో గెలుపొందిన వారు జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా స్థాయిలో నిలిచిన విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలను బహుకరించడం జరుగుతుందన్నారు. చదువుల్లో రాణించాలంటే ఎంత శ్రద్ధ అవసరమో, అంతకంటే ఎక్కువ శ్రద్ధ, క్రమశిక్షణ క్రీడల్లో రాణించడానికి అవసరమని స్పష్టం చేశారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు పిఎస్ సురేష్ కుమార్, ఎంపీడీవో కృష్ణమోహన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరైన కార్యదర్శులపై చర్యలు తీసుకోండి : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండల కేంద్రం ఎంపీపీ కార్యాలయంలో అధ్యక్షురాలు మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. ఈ సమావేశానికి ఎక్సఅఫిషియల్ సభ్యుడిగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొని, సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారుల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు పంచాయతీ కార్యదర్శులు ఎంపీపీ సమావేశానికి గైర్హాజరుపై ఎమ్ఎల్‌సీ తోట త్రిమూర్తులు ఎంపీడీవో రత్నకుమారిని నిలదీశారు. ఎంపీడీవో అనుమతి లేకుండా గైర్హాజరైన కార్యదర్శులపై చర్యలు తీసుకోవాని ఎమ్ఎల్‌సీ సూచించారు. నాడు నేడు పథకం సెకండ్ ఫేస్‌లో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు అసంపూర్తిగా మిగిలాయని కాలేరు, వల్లూరు సర్పంచ్‌లు దాయం కావేరి, దాసి మీనా కుమారిలు సంబధిత ఇంజనీర్ అధికారిని నిలదీశారు. నిడసనమెట్ట గ్రామంలో వైసీపీ ప్రభుత్వంలో మంజురైన విద్యుత్ ట్రాన్స్‌ఫారం మరోచోటికి తరలించారని జడ్పీటిసి సభ్యులు అబ్బు ఆరోపించారు. వ్యవసాయ బీమా ప్రీమియం సొమ్ములు గతంలోవలె ప్రభుత్వమే చెల్లించాలని ఎమ్మెల్సీ తోట సూచనపై ఎంపీపీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మండల ప్రత్యేక అధికారి విశ్వేశ్వర రావు, ఎంపిడిఒ రత్నకుమారి, తహసిల్దార్ చిన్నారావు, వైస్ ఎంపీపీలు గుణ్ణం బాను ప్రకాశ్, శాకా శ్రీనివాస్, పరిపాలనా అధికారి రాజేంద్ర ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

53వ రోజు కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - ఏలేశ్వరం : నవంబర్ 16న మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ యాజమాన్యం అర్ధాంతరంగా మూసివేయడంతో రోడ్డునపడ్డ 406 మంది కార్మికులు గత 53 రోజులుగా అనేక విధాలుగా ఆందోళన చేపడుతున్నారు. ఆందోళనలో భాగంగా మంగళవారం ఫ్యాక్టరీ ఎదుట 53వ రోజు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గత 53 రోజులుగా కార్మికులు ఆకలితో అలమటిస్తూ అనేక విధాల ఆందోళనలు చేస్తున్న ప్రజాప్రతినిధులకు, యాజమాన్యానికి చీమకుట్టినట్టైనా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మిక సమస్యలు పరిష్కరించలేమని పాత మాటే చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించే వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, చక్రధర్, గోవిందు, ధర్మాజీ, బి ఆది, ఎం కాంతారావు, రామదుర్గ, జయలక్ష్మి, అన్నపూర్ణ, శివలక్ష్మి, పాపారత్నం, చంటి, వరలక్ష్మి ఉన్నారు.

బాలికల సాధికారితే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - గోపాలపురం : గ్రామీణ పల్లె ప్రాంతాల్లో ఉన్న కౌమార దశలోని బాలికల సాధకారిక ఆరోగ్య ప్రమాణాలు పెంపే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కిశోర వికాస కార్యక్రమం నిర్వహిస్తుందని ఎంపీడీవో బి ఎస్ ఎస్ శ్రీనివాస్, ఐసిడిఎస్ సిడిపివో కే నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన కిషోరి వికాసం కార్యక్రమానికి అనేక శాఖల సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ కౌమారదశలో ఉన్న బాలికల సాధికారత, అభివృద్ధిని లక్ష్యంగా 11 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలు, ముఖ్యంగా గ్రామీణ, అట్టడుగు వర్గాల వారు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం రూపొందించ బడిందన్నారు.వారి ఆరోగ్యం, పోషణ, విద్య తో పాటు సంక్షేమం కోసం కృషి జరుగుతుందన్నారు. సిడిపిఓ కే నాగలక్ష్మి మాట్లాడుతూ కిశోర బాలికలకు ఆరోగ్యం మరియు పోషణ అనుబంధ పోషకాహారాన్ని అందించడం ద్వారా కౌమార బాలికల పోషకాహార స్థితిని మెరుగుపరచవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి అప్ శ్రీనివాసరావు, అడిషనల్ సిడిపిఓ యు వి పద్మావతి సూపర్వైజర్లు వెంకటరమణ విజయ్ కుమారి మండల పరిధిలోని గ్రామ సచివాలయాల సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై శిక్షణ

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఎంపీడీవో నాతి బుజ్జి ఆధ్వర్యంలో ఏపీఓ ఆర్ గంగాభవాని ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులకు ఏపీ స్వాన్ ద్వారా కమిషనర్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖవారు జనవరి నుంచి జూన్ వరకు ఆరు నెలల కాలంలో చేపట్టబోయే ప్రాధాన్యత పనులపైన ఉపాధి హామీ చట్టం ప్రధాన అంశాలు, కూలీల హక్కులు, క్షేత్ర సహాయకులు విధులు-బాధ్యతలు, జాబు కార్డులు, మేట్ సిస్టం, పని కొరకు డిమాండ్, మస్తర్ మేనేజ్మెంట్, మార్క్ ఔట్ వర్క్స్, సుపరిపాలన వంటి పలు అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీ పి రమేష్, నలుగురు సాంకేతిక సహాయకులు, ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు 18 గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా కో -కన్వీనర్‌గా శివకుమార్

విశాలాంధ్ర - కాట్రేనికోన : అంబేద్కర్ కోనసీమ జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం కో కన్వీనర్‌గా కాట్రేనికోన మండలం చిరయానం గ్రామానికి చెందిన సంగాని శివకుమార్‌ను నియమించారు. జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం గౌరవ అధ్యక్షులు కర్రి స్వామినాథ్ ఆదేశాల మేరకు 16 మండలాల అగ్నికుల క్షత్రియ సంఘం కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా శివకుమార్‌ని కో కన్వీనర్‌గా నియమించినట్లు జిల్లా సంఘం అధ్యక్షులు తారాడి శివ మంగాళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ అగ్నికుల క్షత్రియ సంఘం బలోపేతానికి, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

బాలికల ఆటల పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - రావులపాలెం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రావులపాలెం మండలం బాలికల ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రావులపాలెం మండల అధికారులు కాకి నాగేశ్వరరావు (అగ్రికల్చర్ స్పెషల్ ఆఫీసర్), రావులపాలెం ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ ఆటలు పోటీలు జ్ఞానాన్ని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి, శత్రుత్వాన్ని పెంచడానికి కాదని తెలిపారు. గెలుపు ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆటల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. ఈ పోటీల్లో రావులపాలెం మండల చుట్టుపక్కల ఉన్న గ్రామాల ఉన్నత పాఠశాలల బాలికలు పాల్గొన్నారు. ముఖ్యంగా రావులపాలెం, ఉబలంక, వెదిరేశ్వరం, ఈతకోట, పొడగట్లపల్లి, గోపాలపురం, రావులపాడు, ముమ్మిడివరప్పాడు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థినులు తమ ప్రతిభను చూపించారు. పోటీలు పూర్తయ్యే సరికి రావులపాలెం ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సువర్ణ కుమారి, ఎంపీడీవో రమేష్, మండలంలోని తొమ్మిది గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

విశాలాంధ్ర – సీతానగరం: భూముల రీ సర్వే కొరకు రైతులు అధికారులకు సహకరించాలని తహసీల్దార్ ఏ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీ సర్వే లో భాగంగా మండలంలో మిర్తిపాడు గ్రామంలో జనవరి 20 నుండి భూముల రీసర్వే ప్రక్రియను ప్రారంభించనుంది. భూముల రీసర్వే చేయుటకు ముందు మిర్తిపాడు గ్రామంలో రైతులందరు భూములకు సంబంధించిన వివరములను అనగా భూమికి సంభందించిన డాక్యుమెంట్స్, పాస్ బుక్, బ్యాంక్ అక్కౌంట్, ఆధార్ సంభందించిన జిరాక్స్ కాపీలు, రైతు ఫోన్ నెంబర్ వివరములతో పాటు చనిపోయిన భూయజమానుల వారసులు వారి పేరుపై భూములను మార్చుకొనుటకు, ఇతరుల వద్ద భూమిని కొనుగోలు చేసినచో భూమిని మీ పేరున మార్పు కొరకు గ్రామ రెవెన్యూ అధికారి వారికి ధరఖాస్తు చేసుకొని భూమిని మీ పేరుపై మార్పు చేసుకొని సంబంధిత డాక్యుమెంట్స్ ను గ్రామ రెవెన్యూ ఆదికారికి అందచేయవలెను. భూముల రీసర్వే చేయు సమయము నందు మిర్తిపాడు గ్రామ రైతులు అందరూ మీకు ఇచ్చిన నోటీసు ప్రకారము తేది సమయము నందు వారి భూమి వద్దకు హాజరై భూముల రీసర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని రైతులను కోరారు.

పంటల బీమా రైతులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర – రాజానగరం : రైతులు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంట భీమా గడువును ఈ నెల 15 వరకు పొడిగించమనీ,రైతులు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి మండల వ్యవసాయ శాఖాధికారి ఎస్.కె.ఇమామి ఖాసిం కోరారు. మండలంలోని నరేంద్రపురం, నందరాడ గ్రామంలో సోమవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మండలంలో దాల్వా సాగుకు సంబంధించి సుమారు పదివేల రెండు వందల ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు చెప్పారు.15 నుండి 20 రోజులు వయస్సు ఉన్న పంటపై తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు,జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ శాఖాధికారులు పి. ధర్మ, ఎస్ కె.దిల్షాద్బి,ఎన్డీఏ కూటమి నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర – మామిడికుదురు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు అన్నారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగముగా పాశర్లపూడిలంకలో మంగళవారం గ్రామమంతా బ్లీచింగ్ చల్లించారు. మురికిగుంటల్లో దోమల నివారణకు ఎబెట్ మందు స్ప్రే చేయించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి డి సురేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి : ఎంపీ

విశాలాంధ్ర – కాకినాడ : రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఆయన కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల బారిన పడి వాహన చోదకులు మృత్యువాత పడుతున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న సామర్లకోట–కాకినాడ ఏడిబి రోడ్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృశ్యా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి సమయాల్లో లైటింగ్‌లేని ప్రదేశాల్లో తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే రాత్రి సమయాల్లో సిబ్బంది గస్తీని మరింత పెంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర – జగ్గంపేట : జగ్గంపేట సర్కిల్ పరిధిలో పోలీసు శాఖచే నిర్వహించిన గ్రామీణ సాంప్రదాయ క్రీడలు మంగళవారం ముగిసాయి. స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ ఆవరణంలో రంగు, రంగుల రంగవల్లులతో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. 2న ప్రారంభమైన వాలీబాల్, కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. ఆఖరిరోజు ఫైనల్ బాలికల కబడ్డీ పోటీల్లో జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. అలాగే సీనియర్ వాలీబాల్‌లో మండలంలోని ఇర్రిపాక టీమ్ ప్రథమ స్థానం సాధించింది. వీరికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు సతీమణి మణి, జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఐసీడీఎస్ సిడిపిఓ పూర్ణిమ తదితరులు అందజేశారు. ఈ సాంప్రదాయ క్రీడల్లో భాగంగా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, టీడీపీ నాయకులు ఎస్‌వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహన్ రావు, జీను మణిబాబు, సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, జగ్గంపేట, గండేపల్లి, ఎస్ఐ లు రఘునాథరావు, యువి శివ నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలి : సీఐ

విశాలాంధ్ర – ఏలేశ్వరం : జూద క్రీడలకు దూరంగా ఉండి సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ప్రత్తిపాడు సిఐ బి సూరిఅప్పారావు అన్నారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన క్రీడోత్సవాలను ఆయన ఏలేశ్వరంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలోని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కోడిపందాలు, గుండాట వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కుటుంబాలతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సాంప్రదాయ క్రీడల ద్వారా యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పెంద్ర శ్రీను, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెద్దబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కో చైర్మన్ జొన్నాడ వీరబాబు, ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు సిబ్బంది పాల్గొన్నారు

హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్టు తనిఖీ

విశాలాంధ్ర – జగ్గంపేట : మండలంలోని గొల్లలగుంటలో నడుపుతున్న చింతాడ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్‌ను 6 గురు అధికారుల బృందం మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సిహెచ్ వెంకట్రావు మాట్లాడుతూ పిల్లలతో హాస్టల్ నడిపే స్వచ్ఛంద సంస్థలు జెజె చట్టం, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌లలో ఏదో ఒక డిపార్ట్మెంట్‌లో రెజిస్టరై ఉండాలన్నారు. లేని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా చింతాడ స్వచ్ఛంద సంస్థ జెజె యాక్ట్‌లో రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, అందుకే తనిఖీకి వచ్చామన్నారు. తనిఖీ చేసిన అధికారుల్లో డీపీఓ ఎమ్ చంద్రశేఖర్, సిడిపిఓ ఎమ్ పూర్ణిమ, పిఒఐసి కె శ్రీనివాసరావు, ఎస్ఐసి జె విజయ, ఎల్‌సిపి ఎం సుధాకర్ ఉన్నారు.

అక్రమ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర – గోపాలపురం : మాతంగమ్మ తల్లి రైస్ మిల్లు లో పిడిఎస్ రైస్ తనిఖీల్లో భాగంగా రైస్ మిల్లు యాజమాన్యంపై 6 ఏ కేసు నమోదు చేసినట్లు మండల తహసీల్దార్ కే అజయ్ బాబు తెలిపారు. మంగళవారం పాత్రికేయులతో తహసీల్దార్ అజయ్ బాబు మాట్లాడుతూ మాతంగమ్మ తల్లి రైస్ మిల్లులో పిడిఎస్ రైసు అక్రమ నిల్వలు ఉన్నట్లుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు నిర్వహించగా రైస్ మిల్లులో ప్లాస్టిక్ సంచులు 40, రెండు టన్నుల 133 కేజీల బియ్యాన్ని, లారీలో అప్పటికే లోడై ఉన్న అక్రమ పిడిఎస్ బియ్యం 580 బస్తాలు, 29 క్వింటాలు బియ్యాన్ని మొత్తం 311 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసి, ఆ బియ్యాన్ని చిట్యాల శివారులో గల శ్రీనివాస ట్రేడర్స్ రైస్ మిల్లులో భద్రపరిచినట్లు తెలిపారు. శ్రీ మాతంగమ్మ తల్లి యాజమాన్యంపై గోపాలపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు మండల తహసీల్దార్ అజయ్ బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ టి. దివాకర్ పాల్గొన్నారు.

కుడిపూడు రాఘవమ్మ మృతి

విశాలాంధ్ర – అమలాపురం : కూలిపోరాటాల ధ్రువతార కామ్రేడ్ కుడిపూడి రాఘవమ్మ మంగళవారం మధ్యాహ్నం మరణించారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. కుడిపూడి రాఘవమ్మ మరణానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కుడిపూడి రాఘవమ్మ మరణం సిపిఎం జిల్లా ఉద్యమానికి తీరని లోటని అన్నారు. వ్యవసాయ కూలీ పోరాటాలు, మద్యపాన వ్యతిరేక పోరాటాలలో క్రియా శీలంగా పనిచేశారని. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలుగా చాలా కాలం సేవలందించారని తెలిపారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలుగా పనిచేశారు. వ్యవసాయ కార్మిక సంఘానికి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షురాలిగా పని చేశారు. ప్రస్తుతం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలుగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు గాను కొనసాగుతున్నారని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అయినవిల్లి మండలం తొత్తరమూడీ గ్రామస్తురాలు. ఆమె భర్త, డబుల్ ఎంఎ మాస్టారు. ఆయన కూడా సిపిఎంలో సభ్యుడిగా సేవలందించారని ఆయన ప్రోత్సాహంతో ఆమె సిపిఎం కార్యక్రమాల్లోకి ప్రవేశించి చురుగ్గా పనిచేసారని తెలిపారు. కుడిపూడి రాఘవమ్మ మరణానికి వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి బలరాం, ఆంధ్రా మాల్యాద్రి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు డాక్టర్ చల్లా రవి కుమార్, డివి రాఘవులు, ఎన్ బలరాం, జి దుర్గా ప్రసాద్, కే కృష్ణవేణి, టి నాగవరలక్ష్మి, డి లక్ష్మి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కమిటి కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, తదితరులు సంతాపాన్ని తెలియజేసారు.

MUNICIPAL CORPORATION :: KAKINADA
EXPRESSION OF INTEREST

ROC. No.0044/2025/E4. Dt: 07-1-2025

Kakinada Municipal Corporation is inviting "Expression of Interest (EOI) for Design, Development, Integration and Maintenance of Web based software solution/Portal for supervision and monitoring of all departmental activities of Kakinada Municipal Corporation, Kakinada", by submission of sealed quotations in conforming with EoI document to the office of the undersigned from interested Agencies/Firms/Companies/Individuals.

The interested agencies can obtain Expression of Interest (EoI) documents from **10.00 AM on 08.01.2025** from KSCCL website http://ksccl.in/express_of_interest.php

The last date for receipt of Expression of Interest (EoI) along with bid is **10.01.2025 till 05.00 PM.**

Any further information contact **Phone: 9493956133;** kmcengineeringsection@gmail.com

Yours faithfully
Sd/- Bhawna, I.A.S.,
Commissioner
Municipal Corporation, Kakinada

ఆదిత్య యూత్ ఫెస్ట్ 'కలర్స్ -2025'కు ఏర్పాట్లు

విశాలాంధ్ర – గండేపల్లి : కాకినాడ జిల్లా సూరంపాలెం ఆదిత్య యూని వర్సిటీ. విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే కాదు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యా ర్థుల తల్లిదండ్రులు సైతం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'వర్ణమయం స్వప్నం' ఆదిత్య 'కలర్స్–2025'కు ఆదిత్య ప్రాంగణం ముస్తాబయింది. యువత ఉత్సాహంగా ఆడి పాడి తమలోని టాలెంట్‌ని మిరుమిట్లు గొలిపే కాంతి పుంజాలుతో పోటీ పడుతూ చేసే ప్రదర్శనలు ఉత్తేజ పరిచే సాంస్కృతిక ప్రదర్శనలు పొట్ట చెక్కలయ్యే విధంగా నవ్వించే స్కిట్‌లు అనుభవసారం రంగరించి పెద్దలు అందించే సందేశాలు ఇంద్రధనుస్సు ఇలపై విరిసిందా అన్నట్లు సినీ ప్రముఖుల సందడి...అమ్మాయిల ఫ్యాషన్ డ్రెస్‌లు సరదా..సరదా కబుర్లు చిరు చిరు తిళ్ళు లభించే అంగళ్ళు ఇలా ఎన్నో హంగులతో మరో ప్రపంచంలో విహరిస్తున్న అనుభూతిని కలిగించే ఆదిత్య కలర్స్ ఈ జనవరి 09,10,11 తేదీల్లో ఆదిత్య యూత్ ఫెస్ట్ "కలర్స్"కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పత్రికా ప్రతినిధులతో డా సతీష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 60 వేలకు పైగా విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారు అనే అంచనాతో అందుకు సంబంధించిన వివిధ విభాగాలకు సంబంధించి సాంస్కృతిక, ఫుడ్, ఫెటే స్టాల్స్ నిర్వహణ, వసతుల కల్పన రవాణా క్రమశిక్షణ తదితర కమిటీలను నియమించినట్లు డా సతీష్ రెడ్డి తెలిపారు.

10న ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటన : కలెక్టర్

విశాలాంధ్ర - పిఠాపురం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 10న పిఠాపురం పర్యటన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీ, డ్వామా, పశుసంవర్ధక శాఖ అధికారులు, జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. పిఠాపురం, గొల్లప్రోలు మండలాలోని మల్లం గ్రామంలోని గోకులం, విరవాడ, చేబ్రోలులో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల మైదానాలు, పిఠాపురం మున్సిపాలిటీలో ఆర్ఆర్బీహెచ్ఆర్ జూనియర్ కళాశాల, పిఠాపురం పురపాలక ఉన్నత పాఠశాల, మైదానం, కుమారపురం గోకులాలు, గొల్లప్రోలు మండల ప్రజా పరిషత్తు కార్యాలయం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న మండలం రెవెన్యూ అధికారి కార్యాలయం, యుపీహెచ్సీ భవనం, పొంపుహౌసులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తాటిపర్తి గ్రామంలో జరుగుతున్న మంచినీటి పైపు పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జేడీ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణరావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి వి రవికుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాష్ రావు, పిఠాపురం మున్సిపాలిటీ కమిషనర్ కనకారావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సృష్టికి మూలం అమ్మ

విశాలాంధ్ర- కొవ్వూరు: సృష్టికి మూలం అమ్మ అని ఆ అమ్మ ఓ మహిళేనని అటువంటి మహిళలను కాపాడుకోవా ల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కొవ్వూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సిడిపిఓ మమ్మీ ఆధ్వర్యంలో కిషోరి వికాసం శిక్షణ తరగతులు నిర్వహించారు. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు యుక్తవయసులో బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కొవ్వూరు మండల పరిషత్ అధికారి సుశీల, ఐ సి డి సి కొవ్వూరు ప్రాజెక్ట్ అధికారి మీ మమ్మీ, సూపర్వైజర్లు విజయలక్ష్మి, భాను పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా ఉత్సవాలు

విశాలాంధ్ర - యానాం : యానంలో సంక్రాంతికి ముందుగానే ధ్యానం, పరిసర ప్రాంత ప్రజానీకానికి పండగ వాతావరణం నెలకొంది .ప్రతి సంవత్సరం జనవరి 6, 7, 8 తేదీలలో ప్రజా ఉత్సవాలు , ఫల పుష్ప ప్రదర్శనను ఏర్పాటు చేసి నూతన సంవత్సరంలో ప్రజలందరికీ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం మల్లాడి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిపించడం జరుగు తుంది. 21వ ప్రజా ఉత్సవాలు, 23వ ఫల పుష్ప ప్రదర్శన వ్యవసాయ శాఖ పర్యాటక శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం పలు పుష్ప ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా పుష్ప టు సెట్టింగ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ రకాల మొక్కలు, పండ్లను ఆకర్షణీయంగా అలంకరించి పూల ప్రేమికులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మాలను తిలకించేందుకు ఆశావహులు బారులు తీరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల కళాకారులచే ఫ్యాషన్ షో, సోనీ టీవీ డ్యాన్స్ షో విన్నర్స్ ప్రత్యేక ప్రదర్శన, అంతర్జాతీయ రష్యన్ కళాకారులచే నృత్య ప్రదర్శన వీటితోపాటు యానాం వైజాగ్ కళాకారులచే ప్రత్యేక తెలుగు సాంప్రదాయ కళలు ప్రదర్శించారు.

ప్రకృతి సోయగాలు

అభిరామ్ ఖాతాలో మరో అపురూప అవార్డు

విశాలాంధ్ర - రాజానగరం : తన పేరుతో పాటు తమ గ్రామం పేరు సైతం తన ఛాయా చిత్రగ్రాహకం (ఫోటో) కళలతో ప్రపంచానికి చాటి చెప్పడం పరిపాటిగా మారింది. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని కొత్త తుంగపాడు గ్రామానికి చెందిన గొల్లపల్లి అభిరామ్ ప్రతి ఏటా దేశంలో ఏదో మూల జరిగే ప్రకృతి సోయగాలు తన కెమెరాల్లో బంధించి వార్తల్లో నిలుస్తాడు. అయితే ప్రస్తుత ఏడాది లో అభిరామ్‌తో పాటుగా మండలం లోని శ్రీ కృష్ణపట్నం గ్రామానికి చెందిన కుందేపూడి సత్యనారాయణ(బుజ్జి)కూడా తన ఛాయాచిత్రకళను చాటిచెప్పారు. అంతరించిపోతున్న గిరిజన జాతి నందు బోండా తెగను వారి యొక్క సాంప్రదాయ వేషధారణ నృత్యాలు జీవనశైలి విధానాల పై ఒడిశా రాష్ట్రంలోని మలకన్ గిరి జిల్లా గోవిందా పల్లి పరిసర గ్రామాల్లో ఈ నెల 5,6 తేదీల్లో తెలంగాణ రాష్ట్రం ఖమ్మంకి చెందిన ప్రముఖ ఛాయాగ్రాహకుడు హుస్సేన్ ఖాన్ అధ్యక్షతన జరిగిన 7వ జాతీయ వర్క్ షాప్ పోటీలకు మండలం నుంచి పాల్గొన్నారు. దీంతో ఆ సమీపంలోని బోండా తెగను వారి యొక్క సాంప్రదా య వేషధారణ నృత్యాలు జీవనశైలి విధానాలను తమతమ కెమెరాల్లో బంధించి, పోటీల్లో అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా కుందేపూడి సత్యనారాయణ(బుజ్జి) రజిత బహుమతి కైవసం చేసుకోగా, అభిరామ్ తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు బహుమతులు, మెమొంటో, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏఆర్పిఎస్, ఎఫ్ఆర్పిఎస్,ఏఎఫ్ఐపి, ఎఫ్ఐపి సభ్యులు వివిధ రాష్ట్రాల నుంచి పోటీలకు విచ్చేసిన ఛాయా చిత్ర గ్రహకులు అభినందించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: కోడిపందేలు నిర్వహించడం నేరమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం కోడిపందాల నిషేధ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సంక్రాంతికి సమయంలో జిల్లాలో సంప్రదాయ ఇంకా చట్టవిరుద్ధమైన కోడిపం దాలను నిరోధించే ప్రయత్నాలను ముమ్మరం చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ యాక్ట్, 1974, సెక్షన్ 9(1), సెక్షన్ 9(2) కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు డిస్ట్రిక్ట్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ (డీఎస్పీసీఏ) చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ నిషేధం అమలుకు, పశుసంవర్ధక శాఖ అధికారులు, స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృం దాలు గ్రామ స్థాయిలో జరుగుతున్న కోడిపందేల నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తాయన్నారు. కోడిపందేలు నిర్వహించకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం, నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడం చేస్తాయన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.టి.గోవిందరాజు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డా.హర్ష, డా.జాహ్నవి, ప్రభుతులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్ యానాం సముద్రతీరంలో భారీ స్థాయిలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు తెలిపారు. సంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ సంబరాలు వుంటాయన్నారు. కోడిపందాలు, రంగుల రాట్నాలు, గొబ్బెమ్మలు, భోగిమంటలు, గంగిరెద్దులు వంటి గ్రామీణ ఆటపాటలతో పాటు అన్ని సంప్రదాయ క్రీడలు పోటీలు నిర్వహిస్తారు. ఇతర రాష్ట్రాల నుండి తరలి వచ్చే లక్షలాది మంది పర్యాటకులు తెలంగాణ, కేరళ, కర్ణాటక, చెన్నై నుండి అత్తవారిళ్లకు వచ్చే లక్షలాదిమంది కోనసీమకు వస్తారని ఇక్కడ జరిగే ఆటల పోటీలలో సందడి చేస్తారని దానికి తోడు సినీ కళాకారులు, జబర్దస్త్ కళాకారులు వస్తారని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. కోనసీమ పిండి వంటలు ప్రత్యేక ఆకర్షణలు కానున్నాయని ఆయన చెప్పారు. కోనసీమలో సంక్రాంతి శోభ ఉట్టిపడేలా సర్వాంగ సుందరంగా నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆనందరావు తెలిపారు.

ఆటలతో ఆరోగ్యం

విశాలాంధ్ర - ఆలమూరు : ఆటలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆలమూరు మండల టిడిపి అధ్యక్షులు డిసి చైర్మన్ మెర్ల గోపాలం, ఎంపీడీవో రాజు అన్నారు. కోనసీమ క్రీడా ఉత్సవాల్లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి 1 అప్పాజీ ఆధ్వర్యంలో ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళ వారం మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో వాలీబాల్, కోకో,కబాడీ అథ్లెటిక్స్ తదితర ఆటలను నిర్వహించారు. పరిశీలకులుగా కోనసీమ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ ఆర్‌కెపి ప్రసాద్ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్ల బాబు, ఈదల సత్తిబాబు, పెదపల్ల, సందిపూడి సర్పంచులు ఏడిద సత్యశ్రీ ప్రసాద్, తోట భవాని, వ్యాయామ ఉపాధ్యాయులు సత్తిబాబు పాల్గొన్నారు.

హెచ్ఎంపీవిపై భయాందోళనలు అవసరం లేదు : రామకృష్ణ

విశాలాంధ్ర - కాకినాడ : హెచ్ఎంపివి కొత్త వైరస్ కాదు-ఇది దశాబ్దాలుగా తెలిసిన సాధారణ జలుబు వైరస్. శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్‌ల కోసం మల్టీప్లెక్స్ PCR ప్యానెల్‌ను ఎక్కువగా ఉపయోగించడంతో, జలుబు లక్షణాలతో ఉన్న రోగులలో హెచ్ఎంపివిని గుర్తించడం ఇప్పుడు సర్వసాధారణమని కాకినాడ ట్రస్ట్ హాస్పటల్ డైరెక్టర్, రోటరీ క్లబ్ సభ్యులు డా. రామకృష్ణ దీనిపై ప్రజలకు మరిన్ని వివరాలు తెలియజేశారు. వైరస్‌ల మాదిరిగానే సంక్లిష్టతలు అప్పుడప్పుడు అభివృద్ధి చెందుతాయి, ఇవి సాధారణంగా రోగనిరోధక శక్తి లేని వ్యక్తులు, చిన్నపిల్లలు, వృద్ధుల వంటి అధిక-ప్రమాద సమూహాలకు పరిమితం చేయబడతాయి. ముఖ్యంగా, ఇన్‌ఫ్లుm+C² (ఫ్లూ) వంటి వైరస్‌ల కంటే హెచ్ఎంపివి చాలా తక్కువ ప్రమాదకరం. మనము నిరాధారమైన భయాన్ని వ్యాప్తి చేయకుండా, ఖచ్చితమైన, సాక్ష్యం-ఆధారిత సమాచారంతో ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ (హెచ్ఎంపివి) పై అవగాహన కోసం ప్రశ్నలు, సమాధానాలు

ప్రశ్న : హెచ్ఎంపివి అంటే ఏమిటి?

సమాధానం : హెచ్ఎంపివిది అనేది ఒక శ్వాసకోశ వైరస్. ఇది సాధారణంగా జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి తేలికపాటి లక్షణాలు కలిగిస్తుంది. కానీ చిన్న పిల్లలు, వృద్ధులు, మరియు రోగ నిరోధక శక్తి తగ్గిన వ్యక్తుల్లో తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుంది.

ప్రశ్న : చైనాలో హెచ్ఎంపివి కేసులు ఎందుకు పెరిగాయి?

సమా : 2024 చివరిలో, ఉత్తర చైనాలో హెచ్ఎంపివి కేసులు గణనీయంగా పెరిగాయి. డిసెంబర్ 16 నుంచి 22 వరకు, హెచ్ఎంపివి పాజిటివ్ కేసులు 6.2%, ఆసుపత్రిపరమైన చేరికలు 5.4%గా నమోదు అయ్యాయి.

ప్రశ్న : హెచ్ఎంపివి కోవిడ్-19 లాంటి ప్రమాదం కలిగిస్తుందా?

సమాధానం : లేదు, హెచ్ఎంపివి కోవిడ్-19 కంటే తక్కువ వ్యాప్తి కలిగిన వైరస్. ఇది అంతర్జాతీయ స్థాయిలో పెద్ద ముప్పు కలిగించే అవకాశం లేదు. అయితే, పిల్లలు, వృద్ధులు మరియు రోగ నిరోధక శక్తి తగ్గిన వారు జాగ్రత్తగా ఉండాలి.

ప్రశ్న : భారతదేశంలో హెచ్ఎంపివి కేసులు నమోదయ్యాయా?

సమాధానం : బెంగళూరు, అహ్మదాబాద్‌లలో చిన్న పిల్లలలో హెచ్ఎంపివి కేసులు నమోదయ్యాయి.

ప్రశ్న : హెచ్ఎంపివి కోసం ప్రత్యేక మందులు లేదా టీకాలు ఉన్నాయా?

సమాధానం : లేదు, ప్రస్తుతం హెచ్ఎంపివి కోసం ప్రత్యేక మందులు లేదా టీకాలు లేవు. చికిత్స ప్రధానంగా లక్షణాలను తగ్గించడం, మౌఖిక ద్రవాలు (oral hydration) అందించడం, విశ్రాంతి తీసుకోవడంపై ఆధారపడి ఉంటుంది.

ప్రశ్న : హెచ్ఎంపివి నుంచి రక్షణ పొందడానికి ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

సమాధానం : చేతులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. దగ్గుతో బాధపడుతున్న వారితో సమీపంగా ఉండకుండా ఉండాలి. రోగ నిరోధక శక్తిని బలోపేతం చేయడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు.